జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 26 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్

*కరీంనగర్, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి*



కరీంనగర్ పట్టణంలోని సిఎస్ఐ వెస్లీ కేథడ్రల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అనంతరం చిన్నారులతో, పాస్ట్రేట్ కమిటీ మెంబెర్స్ తో కలిసి కేక్ కట్ చేసారు.క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సిఎస్ఐ చర్చి పాస్ట్రేట్ చైర్మన్ రెవ.ఆర్ పాల్ కొమ్మాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ దేవదాస్,కోశాధికారి నెల్సన్,కమిటీ సభ్యులు కాల్వ వినయ్ కుమార్,రేఖా ఫ్రాన్సిస్,సాగర్,ప్రదీప్ కుమార్, బొబ్బిలి విక్టర్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోట్లు ఖర్చు చేశారు... గాలికొదిలేశారు...!

2 లో..

**రోడ్డుపైనే కూరగాయల విక్రయాలు**

**ప్రమాదాలు జరుగుతున్న పట్టని వైనం**

**ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**రైతు బజార్ నిర్మించిన నిరుపయోగం**

**సమీకృత మార్కెట్ వినియోగంలోకి రాని వైనం**

**అధికారులు దృష్టి వినియోగంలోకి తేవాలని వేడుకోలు**

ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ టవర్ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, నిజాంబాద్ రోడ్ బీటు బజార్ ప్రాంతంలో సమీకృత మార్కెట్ నిర్మించారు కానీ వాటిని వినియోగంలోకి తేకపోవడంతో రైతులు రోడ్ల పక్కనే కూరగాయలు విక్రయిస్తున్నారు. ఆరోడ్డు వెంట వెళ్లే వాహనదారులు విద్యార్థులు, పాదాచారులకు, ప్రయాణికులకు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు నిత్యకృత్యాలయ్యాయి... ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, మాంసము, పూలు అమ్మకాలకు కోట్లు ఖర్చు పెట్టి, రైతు బజార్, సమీకృత మార్కెట్లు నిర్మించారు. పాత బస్టాండ్ మినీగ్రౌండ్ ప్రాంతంలో రైతు బజార్ నిర్మించారు. కానీ వాటిని వినియోగంలోకి తేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా ఇప్పటివరకు సమీకృత మార్కెట్లు ప్రారంభించకపోవడంతో రైతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వాలు సౌకర్యాలు కల్పిస్తున్న వాటిని వినియోగంలోనికి తీసుకురావటంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి...



◆ జగిత్యాల బ్యూరో, ప్రజాజ్యోతి

## సామాన్యుడికి అందుబాటులో ఫంక్షన్ హాల్ నిర్మాణం అభినందనీయం..

**చిగురుమామిడి శ్రీమహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్...**

**యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి..**



*చిగురుమామిడి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)*

సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చిగురుమామిడి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ ను నిర్మించడం అభినందనీయమని, శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అభినందనలు తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో దాదాపు రెండు ఎకరాల విశాలమైన స్థలంలో రెండు కోట్ల రూపాయలతో అన్ని హంగులతో సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రానికి చెందిన మాజీ కార్పొరేటర్ గుర్రం మురళి గౌడ్ ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు యాజమాన్యం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల కేంద్రం దినదిన అభివృద్ధి సాధించాలని,ఫంక్షన్ హాల్ ను

మిగతా 2 లో...

**ఆటోలో బంగారం ఆభరణాల బ్యాగు పోగొట్టుకున్న మహిళ**

# గంటల వ్యవధిలో రికవరీ

*కరీంనగర్ క్రైం, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి*



బంగారం వెండి వస్తువులు ఉన్న బ్యాగును ఓ మహిళా బుధవారం ఆటోలో పోగొట్టుకొగా వన్ టౌన్ పోలీసులు ఆచూకీ కనిపెట్టి రికవరీ చేసి అప్పగించారు,వన్ టౌన్ సిఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం కాలికోట మౌనిక అనే మహిళా వారి కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం బస్టాండ్ కు ఆటోలో ప్రయాణించింది,4 తులాల బంగారం,8 తులాల వెండి కలిగిన బ్యాగును తొందరలో ఆటోలో మర్చిపోయి ఆటో దిగింది,ఆటో దిగిన తర్వాత బ్యాగ్ లేదని గమనించిన మౌనిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది,సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు ఆటో డ్రైవర్ అహ్మద్ ఖాన్ ను గుర్తించి వివరాలు సేకరించగా వేరే మహిళ తన బ్యాగ్ అనుకోని తీసు కెళ్లినట్లు గుర్తించారు,ఆ మహిళ దిగిన ఇంటిని గుర్తించి బంగారం,వెండిని రికవరీ చేసి మౌనికకు అందించారు,ఈ సందర్భంగా బ్యాగును వెతికి పట్టుకున్న క్రైమ్ పార్టీ కుమార్,బ్లూ కోర్టు సిబ్బంది అశోక్,ఆటో డ్రైవర్ హైమద్ ఖాన్,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వాజీజ్ ఖాన్,అహ్మద్ లను సిఐ అభినందించారు.

## ప్రపంచ గతినే మార్చిన యేసుక్రీస్తు పుట్టుక

**– ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ఏకైక పండుగ క్రిస్ మస్**

**క్రీస్తు శకం,క్రీస్తు పూర్వం యేసుక్రీస్తు పుట్టుకతో ప్రారంభం**

**నాచుపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**



*కొడిమ్యాల,డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి ):*

మండలం నాచుపల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడుతూ యేసుక్రీస్తు పుట్టుక ప్రపంచ గతినే మార్చిందని,ప్రపంచ వ్యాప్తంగా, గ్లోబల్ ఫెస్టివల్ గా నిర్వహించుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని,క్రీస్తు శకం,క్రీస్తు పూర్వం క్రీస్తు పుట్టడం వల్ల జరిగిందని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా సండేస్కూల్ పిల్లలు చేసిన డ్యాన్సులు,పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాస్టర్ స్టీఫెన్ క్రీస్తు పుట్టుకలోని

మిగతా 2 లో...

## సామాన్యుడికి అందుబాటులో ఫంక్షన్ హాల్ నిర్మాణం అభినందనీయం..





(మొదటి పేజీ తరువాయి...)

సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతంలో శుభకార్యాలయలు చేసుకోవాలంటే చాలా దూరం వెళ్లాల్సి వచ్చేదని,అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఉన్న ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంత్రి పొన్న ప్రభాకర్ ను మురళి గౌడ్ కుమారులు అజయ్ గౌడ్,సంజయ్ గౌడ్, వంశీ గౌడ్ లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మాజీఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,నాయకులు చిట్టుమల్ల రవీందర్,సత్యనారాయణ రెడ్డి,మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,యువజనకాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్,గౌడ సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం గౌడ్,బండారుపల్లి చంద్రం గౌడ్,రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంఘం జిల్లాఉపాధ్యక్షుడు పోటు మల్లారెడ్డి, గూడెం లక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య,వంగ కనకయ్య,సిపిఐ నాయకులు తెరాల సత్యనారాయణ,మాజీసర్పంచ్ లు లక్ష్మణ్,దేవులపల్లి భద్రయ్య,శ్రీమూర్తి రమేష్,కోన శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గతినే మార్చిన యేసుక్రీస్తు పుట్టుక



(మొదటి పేజీ తరువాయి...)

పరమార్థాన్నివివరించాడు.ఎమ్మెల్యే చర్చి సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,పిడుగు ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, గాజుల శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్ల లింగయ్య, తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్, అంతడుపుల జలందర్, తిరుమలేష్, నవీన్, భరత్, తిరుపతి, విక్రమ్, పార్టీ నాయకులు, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

# కోట్లు ఖర్చు చేశారు... గాలికొదిలేశారు..

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

ప్రజల సౌకర్యార్థం రైతు బజార్ టవర్ ప్రాంతంలో కూరగాయల మార్కెట్, నిజాంబాద్ రోడ్ బీటు బజార్ ప్రాంతంలో సమీకృత మార్కెట్ నిర్మించారు కానీ వాటిని వినియోగంలోకి తేకపోవడంతో రైతులు రోడ్ల వెంటనే కూరగాయలు విక్రయించడంతో ఆ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు విద్యార్థులు పాదాచారులకు ప్రయాణికులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, మాంసము పూలు అమ్మకాలకు కోట్లు పెట్టి, రైతు బజార్, సమీకృత మార్కెట్ను నిర్మించారు. పాత బస్టాండ్ మినీగ్రౌండ్ ప్రాంతంలో రైతు బజార్ నిర్మించారు కానీ అందులో కూరగాయలు విక్రయించక ఆ ప్రాంతాల్లోని రోడ్డు వెంటనే కూరగాయలు విక్రయించడంతో ఆ ప్రాంతం గుండా వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు సమీకృత మార్కెట్లో ప్రారంభించకపోవడంతో రైతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించిన ల్యాండ్ రెండు ఎకరాల ఆరు గంటల భూమిని జగిత్యాల మున్సిపల్ కు కేటాయించగా మూడు సెలు నిర్మిస్తున్నారు అందులో ఒకటి కూరగాయలు రెండవది మటన్ చికెన్ మూడోది పూలు విక్రయాలు జరపడానికి నిర్మాణాలు చేపట్టినారు. ఏ సమీకృత మార్కెట్ యాడ్ నిర్మాణానికి 4 కోట్ల 50 లక్షలు పెట్టి నిర్మించగా నేటికీ ప్రారంభం కాకపోవడంతో పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమీకృత మార్కెట్ యార్డును ప్రారంభించకపోవడంతో కూరగాయలు విక్రయించే రైతులు మహిళలు నటరాజ్ చౌరస్తాం నిజాంబాద్ రోడ్డు, ఎల్ జి రామ్ లాడ్జ్, కొత్త బస్టాండ్ , టవర్ సర్కిల్ ,వివిధ రోడ్డు కూడళ్లలో కూరగాయలను రోడ్డు పై అమ్ముచు ట్రాఫిక్ కి అంతరాయం కలిగించడంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇదే అదునుగా చూసుకొని కొందరు వ్యాపారస్తులు రోడ్డు పైకి సామానులను పెట్టుతూ ట్రాఫిక్ ఇబ్బందుల కు గురి చేస్తున్నారు . ఈ సమీకృత మార్కెట్ ను ప్రారంభించక పోవడం వల్ల ఇదే అదునుగా చూసి కొందరు షెడ్లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతునఎల్ నట్లు సమాచారం . కూరగాయలు రోడ్ల వెంట విక్రయాలు చేపట్టడంతో ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ఆయా ప్రాంతాల వెంట స్కూలు కాలేజీ విద్యార్థులు వెళ్లడం చేత ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులు కోరుకోవడం తోపాటు ప్రమాదాలకు గురవుతున్నారు. సమీకృతం మార్కెట్ యార్డు రైతు బజార్లలో మధ్యాహ్నం రాత్రి వేళలో యువకులు గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవించడం గంజాయి సేవించడం అడ్డాలు వేయ డం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు.సత్వరమే ఈ నూతన సమీకృత మార్కెట్టును వినియోగం లోకి తేవడంతో పాటు రైతు బజార్ లోపల కూరగాయలు విక్రయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అలాగే టవర్ ప్రాంతంలో ఉన్న మార్కెట్ లోపల విక్రయించాలని పలువురు కోరుతున్నారు.

## క్రైస్ట్ చర్చి జగిత్యాల లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి**

క్రైస్ట్ చర్చి జగిత్యాల లో ఘనంగా జరిగిన క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ఆరాధనలు జరిగినాయి. ఇందులో బాగంగా పాస్టర్ జేకరయ్య, విలియం క్రీస్తు జననం అధే విధంగ క్రీస్తు చూపిన ప్రేమను ఇతరుల పట్ల కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అని వారి సందేశాలలో ప్రస్థావించారు. తదుపరి జరిగిన ఆరాధన లలో యుత్ వారిచే ప్రత్యేక గీతములు ఆలపించారు. ఈ ప్రార్థనలో డాక్టర్ రమేష్ రాబర్ట్ కిరణ్ దినకర్ దిలీప్ ప్రశాంత్ మరియు సంఘ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణం లోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం లో బుధవారం ధ్యాన మందిరం నిర్మాణానికి టీటీడీ 10 లక్షల నిధులతో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆడువాళ లక్షమన్ , బలే శంకర్, ఆనందరావు, ప్రవీణ్ రావు, రాజేష్ ,నక్క గంగాధర్, క్రాంతి, బిక్షపతి , బలుసు సాయికుమార్ ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శంకర్రావు , అమర్, కొత్తపల్లి శ్రీనివాస్, గుంటి జగదీశ్వర్ , కూతురి లక్ష్మీ నరసింహారావు గౌరవ అధ్యక్షులు ఉటూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిధులు మంజూరు కి సహకరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు .

## క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..

**జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి:**

ఏసుక్రీస్తు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని, యావత్తు మానవాళికి మార్గదర్శకత్వమని , క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఒ తెలిపారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసు అని అన్నారు.క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చర్చిల నిర్మాణానికి, మరమ్మతులకు, ఆధునీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసిన పాత వి ఆర్ ఓ , వి ఆర్ ఏ లు



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో పాత ఆర్ ఓ, వి ఆర్ ఏ అధికారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డినీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత ప్రభుత్వం వి ఆర్ ఓ, వి ఆర్ ఏ వ్యవస్థను తొలగించగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే వి ఆర్ ఏ, వి ఆర్ ఓ వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని హామీ ఇచ్చింది ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం వి ర్ ఓ, వి ఆర్ ఏ వ్యవస్థను పునరుద్ధీకరించినందుకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# చొప్పదండి నుండి కొలిమికుంట వరకు రోడ్డు బాగుచేయండి

## రాష్ట్ర రహదారి మరమ్మతు పనులకు ఎమ్మెల్యే ఆదేశం



**చొప్పదండి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నుండి రాయపట్నం వెళ్ళు రాష్ట్ర రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని, వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులను ఆదేశించారు. వాహన చోదకులు ప్రమాదాలకు గురి కావడంతో పాటు మండల కేంద్రం నుండి నిత్యం వెళ్ళు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకువచ్చారు. దీంతో చొప్పదండి నుండి కొలిమికుంట వరకు దెబ్బతిన్న రొడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం అధికారులతో చరవాణిలో మాట్లాడి రెండు,మూడు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేసి వాహనాల ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు నిజాన పురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,కౌన్సిలర్ కొట్టే అశోక్,నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ , ముద్దం తిరుపతి, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్,రాజేందర్ రెడ్డి, మావురపు రాములు, పిట్టల వెంకటేష్,సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్,జక్కుల అనిల్, మారం శ్రీనివాస్ యాదవ్, చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, గుంటి స్వరూప,మచ్చ రమేష్, యామ తిరుపతి, బండారి ఆంజనేయులు, కనుమల్ల రాజశేఖర్,బోడిగే తిరుపతి, సోమిడి శ్రీనివాస్,గంగారాం, కళ్యానపు శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లాల అఖిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నైతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం అటల్ జీ

## వాజపేయి 100వ జయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి వస్త్రాలు పంపిణీ చేసిన బీజేపీ నేత బేతి మహేందర్ రెడ్డి



**కరీంనగర్,డిసెంబర్ 25, ప్రజాజ్యోతి,** నైతిక విలువలకు కట్టుబడి దేశ భద్రతను, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్లడడమే కాకుండా స్వపక్షం, విపక్షాలకు ఆదర్శప్రాయుడు మన మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీ అటల్ బిహారి వాజపేయి గారని వారి 100వ జయంతి సంధర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. డిసెంబర్ 25, బుధవారం రోజున వాజపేయి గారి చిత్రపటానికి నివాళులు అర్పించడమే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ 40వ డివిజన్ లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించి వారికి పాంట్స్, షర్టులతో పాటు మహిళ కార్మికులకు చీరలు పంపిణి చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. అలాగే వాజపేయి గారి 100వ జయంతి ఉత్సవాలను సంవత్సరం పాటు జరుపుకోవాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలోని వార్డులు, గ్రామాలు, మండలాల పరిధిలో చెడు వ్యర్థాలను, వాసనలను భరిస్తూ తమ ప్రాణాలకు తెగించి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను స్థానిక బీజేపీ కార్యకర్తలు, నాయకులు అన్నిరకాలుగా ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నేత బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నేతలు బేతి సుమలత, కట్ట సాయికృష్ణ, వావిలాల రోహిత్ రెడ్డి, ఉమ్మెంతుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎడ్ల రత్నాకర్ రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన సభను జయప్రదం చేయండి

## న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజన్న



**గోదావరిఖని, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 28న నిర్వహించ తలపెట్టిన విలీన సభను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే.రాజన్న విజ్ఞప్తి చేశారు.బుధవారం గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు ప్రధాన వక్తగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ ఖట్కర్ హాజరైతారని,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ ప్రజల మధ్య ఉన్న సోదర భావాన్ని దెబ్బతీస్తుందన్నారు.పది ఏళ్ల కాలంగా కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ దేశ సహజ సంపదనంతా దోచిపెట్టిందన్నారు.దేశంలో ఆకలి, అసమానతలు,నిరుద్యోగం,హక్కుల హనన,ప్రశ్నించే వారిని అణిచివేయడం నిత్య కృత్యంగా మారిందని విమర్శించారు.కష్టకాలంలో దేశంలో ఉన్న విప్లవకారులు అంతా ఐక్యమై ప్రజల తరపున పోరాటం చేయాలన్నారు.నక్సల్ బరి,శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల ప్రేరణతో ఏర్పడిన న్యూడెమోక్రసీ పార్టీ ప్రజల తరపున పోరాడిన ఘన చరిత్ర ఉందన్నారు.అనేకమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ఆకాంక్షించారన్నారు.అమర వీరుల ఆశయ సాధనకు రెండు న్యూడెమోక్రసీ పార్టీలు ఐక్యమవుతున్నాయన్నారు.భవిష్యత్తులో విప్లవకారులందరినీ ఐక్యం చేసి బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. అనంతరం సభ వాల్పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, ఎస్ సీ సీ డబ్ల్యూయు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ.వెంకన్న,ఐఎఫ్టీయు నాయకులు ఈ.నరేష్,బి.అశోక్,చిలుక శంకర్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య,పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్,కాదాశి లింగమూర్తి,ఎం దుర్గయ్య,ఎం కొమరయ్య,ఎడ్ల రవికుమార్,ఆర్ రాయమల్లు,కే.మల్లేశం పాల్గొన్నారు.

# ఖని లో ఘనంగా వాజ్ పాయ్ జయంతి వేడుకలు

**గోదావరిఖని, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బుధవారం మాజీ ప్రధాని,దివంగత అటల్ బీహార్ వాజపేయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు.వాజపేయ్ సమర్థ సుపరిపాలన, సేవలు గుర్తు చేసుకుంటూ ఇంటింటికి, గ్రామాలల్లో ప్రధాన మంత్రి సడక్ యోజన కింద అభివృద్ధి కనిపిస్తుందన్నారు.రామమందర్ నిర్మాణంతో వాజపేయ్ చిరకాల వాంఛ నెరవేరిందన్నారు.వాజపేయ్ దేశానికి,పార్టీకి చేసిన సేవలను కొనియాడరారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్,మహావాది రామన్న,పెద్దపల్లి రవీందర్,సుల్వ లక్ష్మీ నర్సయ్య,నరహరి,నవీన్ గౌడ్,సోమారపు అరుణ్,మల్లేష్,మంజుల,శివ,శివరాం మేడిరాజు,సతీష్,బూడిద రమేష్ శ్రవణ్ పాల్గొన్నారు.



# అటల్ బిహారీ వాజ్ పాయ్ కి నివాళులర్పించిన కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 25, (ప్రజాజ్యోతి )** అటల్ బిహారీ వాజ్ పాయ్ శతజయంతిని పురస్కరించుకొని బుధవారం రోజున ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ భారతరత్న, మాజీ ప్రధాని వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజకీయాలలో ఒక నూతన శకానికి నాంది పలికిన గొప్ప రాజనీతిజ్ఞుడు , తన చివరి శ్వాస వరకు దేశ సేవకే జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడు, నిష్కలంకుడు, కర్మజీవి, అజాతశత్రువు, భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు. శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి డివిజన్ పక్షాన ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో గడప భాస్కర్, గాండ్ల నరేష్, కే రామన్న, బండారి రవీందర్, చుక్క రాజు, శ్రావణ్, భాస్కర్, చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ టూటౌన్ సీఐగా కె.సృజన్ రెడ్డి




**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 25, ప్రజాజ్యోతి,** కరీంనగర్ టూటౌన్ సీఐ గా కొరిపల్లి సృజన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుత సీఐ గా పని చేస్తున్న విజయ్ కుమార్ ను బదిలీ చేస్తూ ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు. 2007 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన సృజన్ రెడ్డి ఎస్ఐ గా పనిచేస్తూ అనంతరం 2017 లో సీఐగా పదోన్నతి పొందిన ఆయన జమ్మికుంట,టాస్క్ ఫోర్స్, ఎస్బి సిఐలుగా విధులు నిర్వర్తించి ఉన్నత అధికారుల వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.మట్కా,గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని కోరారు. స్టేషన్లోని ఎస్ఐలు,సిబ్బంది సీఐకి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి 100వ జయంతి..

# భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహానుభావుడు అటల్ బీహారీ వాజ్ పాయ్

## బిజెపి నాయకుడు నాగినేని జగదీశ్వరరావు..



**ముత్తారం డిసెంబర్,25 (ప్రజా జ్యోతి )** బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 100వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించిన మాజీ డైరెక్టర్ నాగిని జగదీశ్వరరావు. బిజెపి నాయకుడు జగదీశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షాల మెప్పును పొందిన ఏకైక వ్యక్తి అటల్ బిహారీ వాజ్పేయి, భారతదేశాన్ని ఒక లక్ష్యంతో నడిపించిన ఏకైక మహానుభావుడు, ఆయన వాక్చాతుర్యం, అందరితో కలుపుగోలు మనస్తత్వంతో, మన్ననలు పొందిన మహా వ్యక్తి అటల్ బీహార్ వాజ్పేయి, అనుబాంబు పరీక్షలు నిర్వహించి భారతదేశం శాస్త్ర పరీక్షకు తక్కువ కాదు అని నిరూపించిన మహా నాయకుడు, కార్గిల్ యుద్ధంలో ఘన విజయం సాధించి భారతదేశ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి అటల్ బీహారీ వాజ్పేయి, మొదట్లో బిజెపి రెండు పార్లమెంటు స్థానాలు గెలిస్తే అందులో ఒకటి అటల్ బీహారీ వాజ్పేయి ఇంకోకరు తెలంగాణ ప్రాంతం వరంగల్ నుండి జంగారెడ్డి. అటల్ బిహారీ వాజ్పేయి స్ఫూర్తితో ఈరోజు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అత్యధిక సభ్యత్వం కలిగి ఉండి ఏకధాటిగా గత 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది. దేశాన్ని అగ్రగామిగా ఉంచడమే లక్ష్యంగా పనిచేసిన నాయకుడు వాజ్పేయి అని కొనియాడారు. వారిని స్మరించుకోవడం నిజంగా ఒక అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.

# సినిమా వాళ్లు తప్ప.. పేద ప్రజలు కనబడరా!

**– రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో పాటు మొత్తం కల్వకుంట్ల కుటుంబానికి సినిమా వాళ్లు తప్ప సామాన్య ప్రజలు కనిపించరని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ అదే వేదిక పైనుండి ముఖ్యమంత్రిని విమర్శించడం సంజయ్ కి మతిభ్రమించింది అనడానికి నిదర్శనం అని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకివచ్చిసంవత్సరంపూర్తయింది ఈ సంవత్సరంలో ఏం పని చేశాడు అని సంజయ్ నిలదీయడం అవివేకమని కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ లో పండి పరిపాలన చేయడం లేదని ప్రజల్లో ఉంటూ ప్రజా పాలన చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని జువ్వాడి కృష్ణారావు అన్నారు కల్వకుంట చంద్రశేఖర రావు ఎమ్మెల్యేగా ఎన్నికైసంవత్సరకాలంపూర్తయిందని ఆయన ఈరోజు వరకు అసెంబ్లీకి ఎందుకు హాజరు కాలేదో మాట్లాడే దమ్ము సంజయ్ కుందా అని నిలదీశారు మొత్తం కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజల రక్త మాంసాన్ని జలగల్లా పట్టిపీడించారని కల్వకుంట్ల చంద్రశేఖర రావును మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ కుటుంబం వరకు తెలంగాణ ప్రజలను దోపిడీ చేశారనికేసీఆర్ ఈ సంవత్సర కాలంలో తెలంగాణ ప్రజల నుండి ఎమ్మెల్యే జీతం రూపంలో తీసుకున్నడబ్బులన్నీ కూడా రికవరీ చేయాలని జువ్వాడి కృష్ణారావుడిమాండ్ చేశారు ఒక దళితుడు అసెంబ్లీ స్పీకర్ గా సభధ్యక్షుడు హోదాలో ఉండడం చూసి ఓర్వలేక అహంకారంతో అసెంబ్లీకి రావడం లేదని కానీ ఇతర జీతభత్యాలు అన్నీ కూడాతెలంగాణప్రజలనుండికేసీఆర్ తీసుకుంటున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారు సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి సిగ్గుండాలని సామాన్య బీద ప్రజలవైపు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిలబడుతుందని సినిమా వాళ్ళ వైపు కల్వకుంట కుటుంబము నిలబడుతుందనిఅన్నారు గతంలో కొండగట్టు వద్ద ప్రమాదం జరిగి 60 మందిసామాన్య ప్రజలు మరణిస్తే కనీసం వారిని చూడడానికి ఆ కుటుంబాలను పరామర్శించే తీరిక లేనటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇతర పారిశ్రామికవేత్తల సంపన్నుల కుటుంబాలలోఏవరైనా మరణిస్తే హుటాహుటిన వెళ్తారని అన్నారు ఈరోజు కూడా మొత్తం కల్వకుంట్ల కుటుంబం అదే బాటలో నడుస్తుందని అన్నారు తొక్కిస్లాటలో మరణించిన బీద మహిళపట్లఒకరాష్ట్రముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన దర్మం వైపు నిలబడ్డారని కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసీఆర్ ను మొదలుకొని కల్వకుంట్ల సంజయ్ వరకు అధర్మం వైపు నిలబడ్డారని ప్రభుత్వాలు చట్టాలు బాధితుల వైపు సామాన్య ప్రజల వైపు నిలబడాలి అది ధర్మం కనుక రేవంత్ రెడ్డి సామాన్య ప్రజల వైపే ఎప్పటికీ ఉంటారని కల్వకుంట్ల కుటుంబంలో అధర్మం వైపు నిలబడరని అన్నారు సినిమా వాళ్లగురించిమాట్లాడేముందునీకు ఓట్లేసిన పేద ప్రజల గురించి ఆలోచించు సంజయ్ సినిమా వాళ్ల గురించి మాట్లాడడానికి నీకు సిగ్గు అనిపించడం లేదా అని జువ్వాడి కృష్ణారావు అన్నారుఈ కార్యక్రమం లో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి పుప్పాల ప్రభాకర్ డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు రాజోజీ సదానంద చారి నేమూరి భూమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వసీం, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి ,మాజీ సర్పంచ్ రాజోజి భూమయ్య, మేకల నరసయ్య, భూస రాజేశ్వర్, సదుల వెంకటస్వామి, బోయిని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# పలు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా లోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో పిల్లలు పెద్దలు పాల్గొని విజయవంతం చేశారుక్రిస్మస్ సంబరాలలో సాంట వింతలు, ప్రేమ సందేశాలు వినిపించారుజిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు మెరుస్తూ కొనసాగాయి ఈ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు అలంకరించిన క్రిస్మస్ చెట్లు, రంగురంగుల దీపాలు, బహుమతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పిల్లల కోసం సాంతా క్లాజ్ పాత్రలో వేషధారణ చేసి ఉల్లాసంగా బహుమతులు పంచిన దృశ్యాలు ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ కేక్ కట్ చేస్తూ ఆనందం పంచుకున్న కుటుంబాలు, స్నేహితులు, సహోద్యోగులు ఈ పండుగకు ప్రత్యేకతను తెచ్చారు.ప్రేమ, శాంతి సందేశంక్రిస్మస్ పండుగ ప్రపంచానికి ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం అనే విలువలపై దృష్టిసారించే సందేశం అందిస్తుంది అని చెప్పారు. పేదలు, అనాథలు, వృద్ధుల హాస్టళ్ళలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానవతా దృక్పథం వెలుగొందింది అని పేర్కొన్నారు. యువత సంఘ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.మార్కెట్లలో సందడిక్రిస్మస్ పండుగకు మార్కెట్లు కొత్త దుస్తులు, బహుమతులు, అలంకరణ సామగ్రితో కళకళలాడాయి. షాపింగ్ మాల్స్, బజార్లలో జనసంద్రం చోటు చేసుకుంది. ప్రతీ ఏటా వలే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన ఆఫర్లు వినియోగదారులను ఆకర్షించాయి.సాంతా క్లాజ్ – పిల్లల మిత్రుడుక్రిస్మస్ పండుగలో సాంతా క్లాజ్ పాత్ర ఎంతో ప్రత్యేకమైనది. పిల్లల కోసం వినూత్నమైన బహుమతులతో వచ్చిన సాంతా, వారికి ఆనందాన్ని అందిస్తూ క్రిస్మస్ ను మరింత ప్రత్యేకంగా మారిందిఈ క్రిస్మస్ అందరికీ శాంతి, ప్రేమ, సంతోషాలను అందించాలనే ఆకాంక్షతో సాగే ఈ వేడుకలు, మానవసంబంధాలనుమరింతబలపరిచే పండుగగా నిలుచింది.






# రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపికైన జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు




**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25,ప్రజా జ్యోతి:**

పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు సిఎం కప్ పోటీలలో పలు విభాగాలలో రాష్ట్రా స్థాయి కి ఎంపిక అయ్యారు.ఫుట్ బాల్ విభాగం లో 8 వ తరగతి విద్యార్థినులు మణిదీపిక, మైత్రీ ,కీర్తన ,శరణ్య, హిమబిందు, జాగృతి, హంసిని లు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే రాష్ట్రస్థాయి సిఎం కప్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.అదే విధంగా బాడ్మింటన్ పోటీల్లో అద్నాన్ రహీం ,శ్రీనిధి ఉత్తమ ప్రతిభ కనబరిచి హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ బాడ్మింటన్ పోటీలకు ఎంపిక అయ్యారు. బాస్కెట్ బాల్ విభాగం లో 9 వ తరగతి విద్యార్థిని సంజన సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం లో జరిగే రాష్ట్ర స్థాయి సిఎం కప్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.కిక్ బాక్సింగ్ విభాగం లో మహేందర్, జయ్యన్, వేదంత్, సఫ్వన్ అలి, రిశ్వంత్, వినీత ,హర్షిణి లు GMC బాలయోగి స్పోర్ట్స్ కంప్లెక్స్ గచ్చిబౌలి లో జరిగే రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించి ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బీయ్యాల హరి చరణ్ రావు,శ్రీధర్ రావు,మౌనిక రావు అజిత,రజిత , ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందిరానగర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 25,ప్రజాజ్యోతి:**

హుజురాబాద్ మండలంలోని శాలపల్లి – ఇందిరానగర్ గ్రామాలలో మాజీ సర్పంచ్ కోడిగూటి శారద – ప్రవీణ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు..క్రిస్మస్పండుగసందర్భంగాఇందిరానగర్ హోరేబు ప్రార్థన మందిరం లో క్రిస్టియన్ భక్తులకు 50వేల రూపాయల దుస్తులు పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.. పండుగ సందర్భంగా దుస్తులను అందించిన మాజీ సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు... డీఎస్పీ రాములు




**మెట్ పల్లి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

వయో వృద్ధులను వేధిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి డీఎస్పీ రాములు అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో డీఎస్పీని కలిశారు. సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని డీఎస్పీకి అందజేశారు. డి.ఎస్.పి రాములు మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లను వేధించే వారిపై పోలీసు శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి ప్రభాకర్ రావు, పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన మాజీ ప్రధాని వాజ్ పాయ్ జయంతి వేడుకలు

**మెట్ పల్లి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పెయి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసినారు. అటల్ బిహారీ వాజ్పేయి చేసిన సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది నేషనల్ హైవేలు, ఉపాధి హామీ పథకం, కార్గిల్ యుద్ధం, అణు పరీక్షలు ఎన్నో పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా చూసిన గొప్ప మహనీయుడు అటల్ బిహారీ వాజ్పేయి అని గుర్తు చేసుకోవడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివం , బీజేవైఎం రాష్ట్ర కార్యకర్త సభ్యులు దోనికిల నవీన్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు సుంకేటి విజయ్, తప్పెట రజిని, చింతల శ్రీకర్ గౌడ్, తోకల సత్యనారాయణ, జుంగుల అనిల్ గౌడ్, బొడ్ల నాగేష్, కలాలి రాజిరెడ్డి, బోడ్ల ఆనంద్, పన్నాల రాఘవరెడ్డి, తునికి వేణుగోపాల్, కొండ్లెపు శ్రీనివాస్, మర్రి నందకిషోర్ , భాస్కర్, బోడ్ల గౌతం, దండికే నరసయ్య, ఉమేష్. దత్తు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25,ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్ దరూర్ క్యాంప్ లో గోవింద్ పల్లె చింతకుంట చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో పట్టభద్రుల ఎమ్ ల్సి జీవన్ రెడ్డి పాల్గొని పిల్లలతో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారుక్రైస్తవ సోదర సోదరీమనులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితర హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి

### పండ్లు పంపిని చేసిన బీజేపీ కార్యకర్తలు



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి**

భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్,పవన్ సింగ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబరి కళావతి, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత,రాపర్తి రాజు,కాసెట్టి తిరుపతి, మామిడాల రాజగోపాల్, సింగం పద్మ, పుష్ప రెడ్డి, కవిత, తరాల మహేష్, మరిపెల్లి సాగర్, జ్ఞానేశ్వర్,గాజుల నారాయణ, ఇట్యాల రాము, రంగు శేఖర్ విష్ణు, బైరి రాజేందర్, ప్రసాద్ మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి )**

క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు కోరుట్ల పట్టణంలోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమమే క్రిస్మస్ అని ఏసుక్రీస్తు సర్వ మానవాళి శాంతి సౌభ్రాతృత్వాలను కోరుకున్నారని నేడు ప్రజలందరూ కూడా శాంతి ప్రేమ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణారావుతోపాటు చర్చ్ ఫాదర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ నాయకులు వార్డ్ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం పుప్పాల ప్రభాకర్ ఎలిశెట్టి భూమారెడ్డి మ్యాకల నర్సయ్య ఎడ్ల రమేష్ చిలువేరి విజయ్ క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్





**జగిత్యాల టౌన్, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి.**

పట్టణంలో గోవిందు పల్లె లోని యేసు రక్తము గార్డెన్స్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం ,కౌన్సిలర్ బొడ్ల జగదీష్,పట్టణ నాయకులూ,యూత్ నాయకులు, చర్చి పాస్టర్ లాజరస్ మరియు భక్తులు తదితరులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**కోరుట్లడిసెంబర్ 25 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో జవహర్ రోడ్ లో నీ కొత్త సునీల్ స్వామి ఇంట్లో అయ్యప్ప 18 మెట్ల పడిపూజను కపిల్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి,సుబ్రమణ్యస్వామి,అయ్యప్ప స్వామి విగ్రహాలకు కేరళ పద్ధతిలో తాంత్రిక పూజలు నిర్వహించి, పంచామృత, ఫల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 18 మెట్ల పైగల పడిని వెలిగించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త సురేష్, సుధీర్, గురుస్వాములు జక్కుల ప్రసాద్, గడ్డం మధు, గుడిసె కోటేష్, చరణ్, కుమారస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, అన్నం అనిల్, తిరుమల గంగాధర్, పుప్పాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## అగ్నిప్రమాద బాధితులకు ఎక్స్ గ్రేషియా ప్రొసీడింగ్ కాపీని అందచేసిన ఎమ్మెల్యే





**జగిత్యాల రూరల్, డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

జగిత్యాలజిల్లాలోని రూరల్ మండలం పొలాస గ్రామంనకు చెందిన ఎడెల్లి మమత వైఫ్ ఆఫ్ ఈశ్వరయ్య గారి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా వారి ఇంటిని పరిశీలించి ప్రభుత్వం నుండి 95,100 రూపాయాల ఎక్స్గ్రేషియా ప్రొసీడింగ్ కాపీని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు కి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వీరి వెంట గ్రామ నాయకులు సురేష్,రామ్ శంకర్ భూమయ్య,నర్సారెడ్డి, రాజు,తిరుపతి ,మల్లయ్య ,శంకర్ ,రాజన్న రాజశేఖర్ ,చిర్ర నరేష్,రెడ్డి ,రాజమల్లు ఎనగందుల శంకరయ్య. తదితరులు పాల్గొన్నారు

## అష్టదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞ కరపత్రాల ఆవిష్కరణ



**కోరుట్ల డిసెంబర్ 25 ప్రజాజ్యోతి**

సనాతన ధర్మ ప్రచారం సమితి ఆధ్వర్యంలో జనవరి 1,2025 నుండి జనవరి 7,2025 వరకు కోరుట్ల పట్టణం, వాసవి కల్యాణ భవనములో శృంగేరి పీఠం ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిచే నిర్వహించనున్న “అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము” ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ వాసవి కళ్యాణ భవనములో జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ధర్మో రక్షతి రక్షితః అనే శాస్త్ర వాక్యం ప్రకారం ఈ విశ్వానికి ధర్మమే మూలం. అట్టి ధర్మాచరణ విషయాలన్నింటినీ వేద వ్యాస మహర్షి పద్దెనిమిది పురాణాల ద్వారా సమాజానికి అందించారు.లోక కళ్యానాన్నీ కోరే మన పురాణ విజ్ఞానం మనం తెలుసుకోవడం,వచ్చే తరాలకు అందించడం మనందరి బాధ్యత. పూర్వం నైమిశారణ్యం లో శౌనకాది మహా మునులకు సూత మహర్షి ద్వారా చెప్పబడిన 18 పురాణాల ప్రవచనంతో మన కోరుట్ల పట్టణమే నైమిషారణ్యంగా సుప్రసిద్ధ పౌరాణికులు బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారి ద్వారా మారబోవుచున్నది. ఒక్క పురాణ పురాణ శ్రవణం దొరకడమే ఎంతో పుణ్యఫలం. ఎన్నో జన్మల పుణ్యఫలంగా మన కోరుట్ల పట్టణంలో లభిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## అభివృద్ధి పనుల కోసం ప్రొసీడింగ్ అందజేత

### – ప్రొసీడింగ్ కాపీ అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల డిసెంబర్ 25 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో 17వ వార్డు గంగంపేట్ లో గల మదర్సా తైజిబుల్ బనత ఉర్దూ స్కూల్ కు రాజ్యసభ నిధుల నుండి మంజూరైన 2,70,000 ప్రొసీడింగ్ కాపీను మౌలానా మాజర్ ఖస్మిని అందజేశారు ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఫహీం,అతిక్, ముక్రం, వాసిక్ ఉల్ రహమాన్,అమెర్ ,అస్లాం,వాజిద్ లు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి





## టీఎస్ యూటీఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్, శ్రీధర్

**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ పాఠశాల లను బలపోతం చేయాలని టీఎస్ యూటీఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏ. వెంకట్, శ్రీధర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రాత్రి వరకు టీచర్స్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహా సభలు నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి అవిశ్రాంత కృషి, గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన విద్య, ప్రస్తుత ప్రభుత్వంలో కనిపిస్తున్న మార్పు ఆశవాహకంగా ఉన్నాయన్నారు. 317జీవో సవరణతోనే బాధితులందరికీ న్యాయం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న డీఏలు, వివిధ రకాల బిల్లులు చెల్లించాలి, 2003 డిఏస్ సి లో నియామకం అయినా ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలాన్నారు. సీపీఎస్ రద్దు, పీఆర్సీని అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పక్షాన సమస్యల పరిష్కారం కోసం నికర్సుగా నిలబడి పోరాడుతున్న సంఘం టీఎస్ యూటీఎఫ్ అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) అన్నారు. సమస్యల పరిష్కారంలో చాంపియన్ గా ఉంటూ పోరాడే సంఘంగా ఐక్య ఉద్యమాల సారథిగా అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఎదుగుతున్నదని చెప్పారు.

ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నదని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్పు కనిపిస్తున్న దనీ, విద్యారంగంపై ఈ ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తున్నదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గత పాలకులు కామన్ స్కూల్ విధానాన్ని తెస్తామని చెప్పారు కానీ ఆచరణలో కాలేదు. ఉపాధ్యాయ ఉద్యమాల ఫలితంగా 8,792 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి టీఆర్టీని 2017లో వేశారు. 2019 నుంచి 2022 వరకు ఆ నియామకాలు జరిగాయి. ఉద్యమాల ఫలితంగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆగస్టులో పరీక్షలు నిర్వహించి అక్టోబర్ లో నియామకాలు చేపట్టింది. ఇది అభినందనీయం. దీంతో ప్రభుత్వ స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరత తీరింది. 20వేల మందికిపైగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, 37 వేల మందికిపైగా బదిలీలు జరిగాయి అని అన్నారు. మహాసభల అనంతరం జిల్లా ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు: తిరుకోవెల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి: అంబటి భూమేశ్వర్. ఉపాధ్యక్షులు: డా. టి. శ్రీనివాస్, అయిటి సుశీల, కోశాధికారిగా ఓజ్జా శ్రీనివాస్, కార్యదర్శులుగా, పి.వి..ప్రసాద్, గడ్డల శ్రీధర్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, గాదె శ్రీనివాస్ రావు, కొండపాక స్వర్ణలత, తులసి ఆగమయ్య, ఎం డి. ఖలీద్ పాషా, ఏనుగుందుల గోపి, ఆడిట్ కమిటీ కన్వీనర్ దాసరి జయంత్ కుమార్, సభ్యులుగా ఏస్. శ్రీనివాస్, బొల్లు శంకర్, కె. గణేష్ లు ఎన్నికయ్యారు. మహిళలా కమిటి సభ్యులు గా ఉషకొల శోభా రాణి, స్పోర్ట్స్ కమిటి కన్వీనర్ గా అనంటుల రవికుమార్, సాంస్కృతిక కమిట్ సభ్యులుగా గడ్డల దామోదర్ ఎన్నికయ్యారు.

## జాబితాపూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### మాజీ ఎంపిటిసి చిత్తరి స్వప్న శ్రీనివాస్.



**జగిత్యాల రూరల్, డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో బుధవారం ఆరాధన ఆలయం సంఘ కాపరి కే అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి చిత్తారి స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ..ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన ఏసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకుంటారన్నారు. అనంతరం చిన్నారులతో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నక్క సతీష్, పొడేటి శ్యామ్, తడగొండ సంతోష్, నక్క వెంకటేష్, యోబు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ లో క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

**రాయికల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో పెద్దలు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు చర్చ్ లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మండ రవి, ఎంబారి వెంకట్ రెడ్డి, ఎండి ముజాజ్ ,తదితరులు పాల్గొన్నారు..



## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి ఉత్సవాలు

**కోరుట్ల డిసెంబర్ 25 ప్రజాజ్యోతి ప్రతినిధి**

భరతమాత ముద్దుబిడ్డ భారతరత్న మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరైన స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా 22వ వార్డులో బాలాజీ రోడ్ రామ్ నగర్ లొ గల విగ్రహానికి పూలమాలవేసి భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంచుతూ ఆ మహనీయుడు చేసిన సేవలను వారికి వివరిస్తూ స్మరించుకోవడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, కౌన్సిలర్ పెండెం గణేష్, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, సీనియర్ నాయకులు ఇందూరి సత్యం, చిరు మల్ల ధనుంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు , జక్కుల జగదీశ్వర్, ఇట్యాల నవీన్ ,కంతం ఉదయ్ ,ఎర్ర రాజేందర్, సాడిగా మహేష్, గుండేటి సంజీవ్, దమ్మ సంతోష్, మేకల గణేష్, నరసయ్య, గజ్జి రంజిత్, గుండేటి సంజీవ్ మరియు వార్డు ప్రజలు నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

